# మచ్చలేని మహానేత గిరిప్రసాద్



వర్ధంతి సభలో బాగం హనుమంత రావు

4 లో

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
గురువారం 25, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## రైతుల పంటను ప్రణాళికాబద్ధంగా

# కొనుగోలు చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల, బిసి సంక్షేమ శాఖల మంత్రి గంగుల కమలాకర్
- ధాన్యం కొనుగోలు అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

ఖమ్మం, మే 24–కెరటం న్యూస్:

జిల్లాల్లో రైతులు పండించిన పంటను ప్రణాళికాబద్ధంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల, బిసి సంక్షేమ శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

వివరాలు 4వ పేజీలో..




## ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో

# వేగం పెంచాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, మే 24–కెరటం న్యూస్:



ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు చేపడుతున్న పునర్నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. టీచింగ్ గది, ఫిజియాలజి ల్యాబ్, హేమటాలజీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ, మ్యూజియం, లెక్చర్ హాల్, పరిపాలన కార్యాలయం తదితరాలను పరిశీలించారు. పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, సానిటరి, డోర్ల ఏర్పాటు పనులు చేయాల్సి వున్నదని అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 14న వైద్యానికి సంబంధించి కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఆ లోగా లోపలి, బయటి పనులన్నీ పూర్తి చేసి, కళాశాలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలన్నారు. జూన్ 14 న వైద్య కళాశాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, విధులందు చేరిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పరిచయ కార్యక్రమం చేపట్టాలని, వైద్య కళాశాల ఏర్పాటు సంబరాలు చేయాలని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 18 న మంచి నీళ్ళ దినోత్సవం చేపట్టనున్నట్లు, ఆ లోగా నగరంలో నిర్మాణంలో ఉన్న ఇఎల్ఎస్ఆర్, ఓ హెచ్ఎస్ఆర్ ల పనులు పూర్తిచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టి, ఉపయోగంలోకి తేవాలన్నారు. ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, మునిసిపల్ డిఇ నవీన్, ఎఇ హుస్సేన్, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

## జడ్చర్ల సభను విజయవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

3 లో



# ఎఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



మేడ్చల్ జిల్లాలో జూన్ 6 7వ తేదీల్లో జరుగుతున్న తెలంగాణ రా ష్ట్ర మున్సిపల్ స్టాప్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి యస్.కె. షాబీర్ పాషా మున్సిపల్ స్టాప్ %ఽ% సంఘం ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సిబ్బందికి పిలుపునిచ్చారు. జూన్,6,7 తేదీలలో మేడ్చల్ లో జరుగుతున్న రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఈరోజు బుధవారం పాల్వంచ ఎఐటియుసీ మున్సిపల్ కార్మికులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై జరిగే ఉద్యమాలలో ఎఐటియుసి నాయకత్వాన వహించిందని వారు గుర్తు చేశారు. మున్సిపల్ రంగంలో చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, లేదా కనీస వేతనం రూ.26,000/-లుగా పెంచాలని, మున్సిపాల్టీల్లో పూర్తి స్థాయిలో పిఎఫ్, ఇయస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని ఎఐటియుసీ తో పాటు ఐక్య కార్యచరణతో ఎన్నో ధర్నాలు రాసరోకోలు నిరసనలు తెలియజేశా మన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 60జి.ఓ.ను ప్రభుత్వమే అమలు చేయలేక చివరకు సర్క్యులర్ నెం.4 విడుదల చేస్తూ రూ. 15,500/-లు లతో సరిపెట్టిందన్నారు. ఏఐటీయూసీ గా కనీస వేతనం రూ.26,000/-లు జీతం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అనేవి లేకుండా అందరినీ రెగ్యులర్ చేయాలి అన్నారు. జూన్ 6,7వ తేదీలలో మేడ్చల్లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని వారు ఈసందర్భంగా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసీ మున్సి పల్ కార్మిక సంఘం పాల్వంచ మున్సిపల్ అధ్యక్షులు నారపోగు రామయ్య, కార్యదర్శి మాడుగుల ప్రసాద్, కోశాధికారి కంచర్ల శ్రీను, అరివెండ్ల మరియమ్మ, పర్శక సారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీఓస్ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సభ్యత్వాలు పూర్తి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్, కార్యదర్శి సాగర్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు దిగ్విజయంగా పూర్తి చేసుకొని మెంబర్షిప్ బుక్స్ మరియు అమౌంట్ నీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడేపల్లి కిరణ్ కుమార్ మరియు కార్యదర్శి ఇర్రి నరేష్ , ట్రెజరర్ హిమాయత్ హుస్సేన్ జిల్లా అధ్యక్షులు సాగర్ అఫ్జల్. హాసన్ , కార్యదర్శి సాగర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శీను గారికి అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ చుంచు వీరనారాయణ కోశాధికారి భాగం పవన్ కుమార్ , టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్ కార్యదర్శి పాల్ వైస్ ప్రెసిడెంట్ ముజీబ్ మెడికల్ ఫారం అధ్యక్షులు ఫిరంగి శ్రీను టీఎన్జీవోస్ బాధ్యులు పురుషోత్తమ రెడ్డి ఫారెస్ట్ ఫోరం అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు బీ ఎల్ ఓ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి



**కలెక్టర్ నుకోరిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్**

**సానుకూలంగా స్పందించి లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ వీ పీ గౌతమ్**

**వీ పి గౌతమ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన టీఎన్జీవో జిల్లా శాఖ**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఐసిడిఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సూపర్ వైజర్ల ను,జిల్లాలో పలు చోట్ల బిఎల్ఓ సూపర్ వైజర్ గా నియమించిన ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఇవ్వవలిసిందిగా, అదేవిధంగా 20 రకాల విధులతో అదనపు భారంగా ఉందని టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్ష తన ఐసిడిఎస్ ఫోరమ్ బాద్యులు కత్తుల రవి, శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం ఐడిఓసి లో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఐసిడిఎస్ సూపర్ వైజర్ల సమస్యల గూర్చి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తక్షణమే సూపర్ వైజర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేస్తూ లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇవ్వడంపట్ల టీఎన్జీవో యూనియన్ ఖమ్మం జిల్లా శాఖా, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఐసిడిఎస్ లో విధులు నిర్వహిస్తున్న మహిళఉద్యోగులకు రేషన్ షాపులలో నుంచి బియ్యం ను అంగన్వాడీ సెంటర్లకు ట్రక్ లలో సరఫరా చేయటం సమస్యగా మారిందని జిల్లా కలెక్టర్ కు టీఎన్జీవో యూనియన్ దృష్టికి తీసుకెళ్లగా,ఇట్టి విషయంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రావుని కలిసి సమస్యనువివరించాలని వారికీ తగు ఆదేశాలు ఇస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హామీ ఇవ్వడంతో టీఎన్జీవో అధ్యక్ష,కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్ లు ఐసిడిఎస్ ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,రూరల్ యూనిట్ ఉపాధ్యక్షురాలు షాకీరా, సర్వే అండ్ ల్యాండ్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్, మురళి, టౌన్ బాధ్యులు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## రామదాసు మృతికి పరికపల్లి శీనన్న పరామర్శ

కొణిజర్ల, కెరటం న్యూస్

కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీకి చెందిన కోటపాటి రామదాసు అనారోగ్యంతో మృతి చెందారు వాళ్ల కుటుంబాన్ని పరామర్శించిన, పొంగులేటి శీనన్న నాయకులు పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శీను, మరియు పెద్దగోపతి దొడ్డబాబు, యూత్ అధ్యక్షులు రంజిత్, పాప గంటి చిన్నబాబు, నా కుటుంబాన్ని పరామర్శించారు అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గడల నరేందర్ నాయుడు కావూరి శ్రీను పదిమల నరేష్ కటుకూరి నరిసింహ రావు కోటపాటి వెంకటేశ్వర్లు నక్క వెంకట్ చార్లెస్ గండమాల జయరాజు అశోక్ కోటపాటి రామకృష్ణ పిల్లట్ల శ్రీకాంత్ సిద్దు కుమార్ గోపి ఉసికలనవీన్ డాకూరి రవి ఉప్పి నాగరాజు బాలరాజు బాలస్వామి తిరుపతిరావు మరికంటి ఎల్లయ్య నవీన్ ఇతరులు పాల్గొన్నారు

## అప్పారావు మృతి పట్ల సీపీఐ (ఎం) సంతాపం

ఖమ్మం అర్బన్, కెరటం న్యూస్



ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం కాలనీ నందు సిపిఎం పార్టీ గ్రామ నాయకులు కామ్రేడ్ అప్పారావు గారు నిన్న రాత్రి చనిపోయినారు వారి భౌతిక్కాయపై సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మున్నా నాగేశ్వరావు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా అప్పారావు పాల్గొన్నారు అని, అతను విప్లవ స్ఫూర్తితో ముందుకు ముందుకు నడవాల్సిన అవసరం వుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ మరియు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ సిపిఎం అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ రావు మండల నాయకులు బొడ్డు పద్మ గ్రామ నాయకులు ఎం పుష్ప నాగమ్మ ఆకుల నరసింహారావు మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించి వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టీఎన్జీఓస్ ఏఈఓస్ సభ్యత్వాలు పూర్తి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్, కార్యదర్శి సాగర్ ఆదేశాల మేరకు వ్యవసాయ విస్తరణ అధికారులు సంఘం సభ్యత్వ నమోదు దిగ్విజయంగా పూర్తి చేసుకొని మెంబర్షిప్ బుక్స్ అమౌంట్ నీ ఏఈఓస్ ఫోరమ్ అధ్యక్షుల షేక్ నాగుల్ మీరా జిల్లా అధ్యక్షులు అఫ్జల్. హాసన్ , కార్యదర్శి సాగర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శీను కి అందచేయటం జరిగినది. ఏఈఓస్ అధ్యక్ష,కార్యదర్శులు రూ.100 లు చెల్లించి తమ సభ్యత్వం పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ చుంచు వీరనారాయణ కోశాధికారి భాగం పవన్ కుమార్ మెడికల్ ఫారం అధ్యక్షులు ఫిరంగి శ్రీను టీఎన్జీవోస్ బాధ్యులు పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణి చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం లో టీపీసీసీ, సీఎల్పీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని మన ఖమ్మం జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన విషయం మీకు తెలుసు ఈ సభ్యత్వ నమోదు చేసిన కూసుమంచి మండల కార్యకర్తలు ఇటీవల చనిపోయినారు,గంగబండ గ్రామంలోని వడిత్య లాల్ సింగ్,ముత్యాల గూడెం గ్రామానికి చెందిన పేరెల్లి లక్ష్మి లు చనిపోయినారు ఈరోజు వారి కుటుంబ సభ్యులు వదిత్యా రంగమ్మ మరియు పేరెల్లి కోటయ్య లకు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల (2,00,000/) చెక్కులను అందచారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పేద,బడుగు వర్గాల ప్రజలకు,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని,ఇన్సూరెన్స్ కార్యక్రమం ప్రవేశ పెట్టిన ఏఐసీసీ ఆదినాయ కత్వానికి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు అనంతరం పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ కార్యక్రమం తీసుకొచ్చి చనిపోయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు చేదోడు కొంత ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించటం మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గర్వకారణం అని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యాలగూడెం సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, పెండ్ర అంజయ్య, తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు, మంకెన వాసు,దాసరి వెంకన్న, వీరబద్రం, రామిరెడ్డి, రమేష్ రెడ్డి, మోహన్, మంచాయ్యా నాయక్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు పద్మావతి, గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఇదే విధంగా తమ కృషిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని,పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.వాసం సాయిరాం 9.8 జిపిఏ,ఆకుల దిలీప్ 9.7 జిపిఏ,శ్రీశాంత్ 9.7 జిపిఏ,జి.అక్షయ 9.2 జిపిఏ సాధించి మండలంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 సంవత్సరానికి గాను 67 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 99 శాతం ఫలితాలు సాధించి మండలంలోని అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా తెల్దారుపల్లి పాఠశాల నిలిచింది.వాసం సాయిరాం 9.8 జిపిఏ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు.ఈ విధంగా మంచి ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులను కృషి చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని ఉపాధ్యా యులను గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య,విద్యా కమిటీ చైర్మన్ రామారావు,గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు బి.వీరబాబు, ఈ.యాదగిరి, జి.వెంకటేశ్వర్లు, కే.వెంకటేశ్వరరావు, సి.హెచ్ శాంతి శ్రీ, జి.రవి,కిషోర్, ఎం.మహేందర్ ,కే.బాబురావు, నాగభూషణం, జావేద్ పాల్గొన్నారు.

### ఢిల్లీలో మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన

# బీజేపీ యం.పిని భర్తరఫ్ చేయాలి

**-మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇంకెప్పుడు ఇస్తారు..?**

**నిరుద్యోగ భృతిని బి.ఆర్.యస్ ప్రభుత్వం అమలు చేయాలి.**

**-పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో కేసిఆర్ ఎందుకు విచారణ జరపడం లేదు..?పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.**

**-మే 27,28 న హైదబాద్ లో డి.వై.యఫ్.ఐ కేంద్ర కమిటీ సమావేశాలు.**

**-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటి సభ్యులు చింతల.రమేష్**

రఘునాదపాలెం, కెరటం న్యూస్



ఢిల్లీలో మహిళ మలయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ యం.పి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ నీ అరెస్ట్ చేసి, భర్తరఫ్ చేయాలని,మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇంకెప్పుడు ఇస్తారని,తెలంగాణలో పేపర్ లికేజీలపై సిట్టింగ్ జడ్జితో కేసిఆర్ విచారణ ఎందుకు జరపడంలేదని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని,వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని,మే 27,28 న హైదబాద్ లో డి.వై.యఫ్.ఐ కేంద్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయనీ డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ వెల్లడించారు. స్థానిక రఘునాదపాలెం మండలం చిమ్మపుడి గ్రామ డి.వై. యఫ్.ఐ,యస్.యఫ్.ఐ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలకు చింతల. రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీలో నెల రోజుల నుండి మహిళ మల్ల యోధులపై లైంగిక వేధింపులకు గురిచేసిన బీజేపీ య%శీ%.పి బ్రిజ్ భూషణ్ సింగ్ నీ వెంటనే అరెస్ట్ చేసి, భర్తరఫ్ చేయాలని ఆందోళనలకు చేస్తున్న మోడీ, బీజేపీ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం చాలా దారుణమనీ,చిన్న కేసు పెట్టి వదిలివేయడం ఏంటని వెంటనే అరెస్ట్ చేసి, భర్తరఫ్ చేయకపోతే ప్రజా ఉద్యమంగా మారుతుందని ఆయన హెచ్చరించారు.మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు తొమ్మిదేళ్లు అవుతున్న ఇంకేపుడు ఇస్తారో యువతకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణలో పేపర్ లికేజిలపై ఏర్పాటు చేసిన సిట్ విచారణ నత్తనడకన నడుస్తుందని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి కేసిఆర్ ఎందుకు భయపడుతున్నాడో సమాధానం చెప్పాలని,నిరుద్యోగులు తీవ్ర నిరాశలో గందరగోళంలో ఉన్నారని భవిష్యత్ లో నిర్వహించే పరిక్షలనైన పకడ్బందీగా నిర్వహించలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగ భృతి రూ,3016 ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు మార్గదర్శకాలు ప్రకటించకుండా,అమలుకు నోచుకోవడం లేదని,వెంటనే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మే 27,28 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే డి.వై.యఫ్.ఐ కేంద్ర కమిటీ సమావేశాలను,మే 26న నేషనల్ సెమినార్ నీ జయప్రదం చేయాలని ఆయన పిల్పునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు జోనెబోయిన.నవీన్, దో%శీ%తు.గణేష్,కొచ్చర్ల. అజయ్, జోనెబోయిన.సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల సభను విజయవంతం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో భాగంగా గురువారం మహబూబ్ నగర్ జిల్లా లో జడ్చర్ల లో నిర్వహించనున్న బహిరంగ సభను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర గురువారం జడ్చర్ల చేరుకుంటుందని సాయంత్రం 4 గంటలకు అక్కడే భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎల్పీ లీడర్ అంటే అసెంబ్లీ లో ప్రజా సమస్యలపై గొంతు ఎత్తడమే కాకుండ ప్రజల్లో తిరుగుతూ నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై కొట్లాడుతున్న భట్టి విక్రమార్క కు సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు. నిప్పుల కొలిమిలా బగబగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా నిరాడంబరంగ ప్రజల మధ్యే తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరించడానికి పట్టు వదలని విక్రమార్కుడి లా కదులుతూ 69 రోజులు గా యాత్ర కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హిమాచల్ ముఖ్యమంత్రి సుక్వీందర్ సింగ్ సుఖు పాల్గొనున్నారని అంతే కాకుండా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి గారు,తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రె గారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నాయకులు పెద్ద యెత్తున పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున అత్యధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల్లు, ప్రజాస్వామ్య వాదులు, కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు అత్యధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## జిల్లా కోర్టులో ఖాళీగా ఉన్న ఏ జి పి పోస్ట్ ను బర్తిచేయ్యండి

లీగల్ ఖమ్మం/హైదరాబాద్, కెరటం న్యూస్

గత పది సంవత్సరాల నుండి ఖమ్మం జిల్లా కోర్టులో ఖాళీగా ఉన్నఅసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పోస్టును పూరించండనీ అలాగే తెలంగాణ కోర్ట్ ఫీస్ అండ్ సూట్స్ వాల్యుయేషన్ యాక్ట్ 1956నీ సవరించి అందులో కొంత మొత్తాన్ని న్యావవద సంక్షేమనికి వినియోగించవచాలని బుధవారం ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు తాళ్లూరి దిలీప్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ ని మరియు లా సెక్రటరీ నర్సింగ్ రావు ను సెక్రటేరియట్ లోని వారి కార్యాలయంలో కలసి వినతి పత్రాలు సమర్పించారు. కొత్తగా ఎన్రోల్ అయినా న్యాయవాదులకి ఇన్సూరెన్సు కార్డ్స్ అప్లై చేసుకోవటానికి అవకాశం కల్పించి నందుకు వినోద్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు బార్ సభ్యుడు దిలీప్ తాళ్లూరి. పై విషయాలపై వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారని తాళ్లూరి దిలీప్ పేర్కొన్నారు.

# మచ్చలేని మహానేత గిరిప్రసాద్

## వర్ధంతి సభలో బాగం

వనం నాగయ్య, కెరటం న్యూస్





తుదిశ్వాస వరకు నిబద్ధతకు, పట్టుదలకు కట్టుబడి పేదల అభ్యున్నతి కోసం కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన గిరిప్రసాద్ మచ్చలేని మహానేత అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దళ కమాండర్గా వీరోచిత పోరాటాన్ని నిర్వహించి పాల్వంచ ఏరియాలో వేలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన మహోన్నతుడు గిరిప్రసాద్ అని తెలిపారు. గిరిప్రసాద్ 26వ వర్ధంతి సభ బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సభకు ముందు పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిప్రసాద్ విగ్రహం వద్ద సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. సభలో హేమంతరావు మాట్లాడుతూ ఎగువ మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన గిరిప్రసాద్ విద్యార్థి దశలోనే సాయుధ పోరాటం పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించిన గిరిప్రసాద్ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పనిచేశారన్నారు. పట్ల స్పష్టమైన అవగాహన కలిగి పరిష్కార మార్గాన్ని చూపగలిగిన రాజకీయ నేతల్లో గిరిప్రసాద్ ఒకరని ఆయన తెలిపారు. 1980. దశకంలో గిరిప్రసాద్ రాష్ట్ర రాజకీయాల్లో చుక్కానిలా వెలుగొందారని హేమంతరావు తెలిపారు. మత రాజకీయాలను దాని ప్రమాదాన్ని ముందే పసిగట్టి మతోన్మాద ప్రమాదాన్ని ప్రజలకు వివరించే వారని ఆయన తెలిపారు. రాజకీయాల్లో ధన ప్రభావాన్ని సైతం ముందే పసిగట్టి అందుకు సంబంధించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రయత్నించే వారన్నారు. మతోన్మాదం ముంచుకొచ్చి దేశానికి ప్రమాదం ఏర్పడిన ప్రస్తుత తరుణంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిలబడి పోరాడడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు సంసిద్దులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్కో జానిమియా, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు,మల్లేష్, రావి శివరామకృష్ణ, నాయకులు పాటి అప్పారావు, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

## మంత్రి గంగుల కమలాకర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్





జిల్లాల్లో రైతులు పండించిన పంటను ప్రణాళికాబద్ధంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల, బిసి సంక్షేమ శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగి, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ కి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 105730.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం అన్లోడ్ చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. కొనుగోలు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదుచేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ సునీత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి

### 333 జీవోను తక్షణమే రద్దు చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీనివాసరావు డిమాండ్

నేలకొండపల్లి,కెరటం న్యూస్

ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడు తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిర్వహణ పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రెండు పూటలా ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన విధించడంతో ఎండ తీవ్రతకు వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం రావెళ్ల భవనం నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కే జమలారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పడిశాల పుణ్యవతి, మున్నంగి లక్ష్మి, పెదపాక మల్లేశ్వరరావు, ముకరాల నరసింహారావు, మార్తి గోవిందు, భూక్య జ్యోతి, పోతనబోయిన పెరుమాళ్ళు, ఎడవల్లి సైదమ్మ, వెంకటప్పయ్య, జి మధు, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మంగాపురంతండలో 20 కుటుంబాలకు చెందిన యువత సిపిఎంలో చేరిక

### సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా తేజావత్ కిరణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



నేలకొండపల్లి,కెరటం న్యూస్

మండలంలోని మంగాపురంతండా సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా తేజావత్ కిరణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని 20 కుటుంబాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా సిపిఐ(ఎం) పట్ల ఆకర్షితులై బుధవారం పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామంలో యువత సిపిఎం పట్ల ఆకర్షితులు కావడం, పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. గ్రామంలో యువ కులు, మహిళలు, రైతులు, కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక పోరాటాలు, ఆందోళనల ఫలితంగా యువత స్వచ్ఛందంగా సీపీఐ(ఎం) విధానాల పట్ల ఆకర్షితు లవుతున్నారన్నారు. గ్రామంలో పూర్వ వైభవం దిశగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య కృష్ణ, నూతన గ్రామ శాఖ సహాయ కార్యదర్శి భూక్య సంజీవ్ గాంధీ, సభ్యులు ఇస్లావత్ రామారావు, ధీరావత్ నాగేశ్వరరావు, గుగులోతు వెంకటేశ్వర్లు, డి నాగరాజు పాల్గొన్నారు.